క్లుప్తంగా

తుంగగూడెం క్వారీకి తిరుమలగిరి కేటాయింపు



తుంగగూడెం క్వారీ నుంచి ట్రాక్టర్లలో రవాణా అవుతున్న ఇసుక

అర్వపల్లి : సాండ్ ట్యాక్సీ విధానం సక్సెస్ అవుతుండటంతో జాజిరెడ్డిగూడెం మండలంలోని తుంగగూడెం ఇసుక రీచ్‌కు మండలాల కేటాయింపు పెరుగుతోంది. ఈ రీచ్‌కు ఇప్పటివరకు సూర్యాపేట, జాజిరెడ్డిగూడెం, నాగారం, తుంగతుర్తి, మద్దిరాల, ఆత్మకూర్(ఎస్) మండలాలు ఉండగా అదనంగా తిరుమలగిరి మండలాన్ని కూడా చేర్చారు. ఈ ఏడు మండలాలకు తుంగగూడెం క్వారీ నుంచి ఇసుక సరఫరా చేయడం జరుగుతుంది. ఈ విధానాన్ని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సహకారంతో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు పకడ్బందీగా అమలు చేస్తున్నారు.

పీఏసీఎస్ డైరెక్టర్ మేకల బక్కయ్య మృతికి సంతాపం

పెన్‌పహాడ్ : పొట్లపహాడ్ గ్రామానికి చెందిన నారాయణగూడెం పీఏసీఎస్ డైరెక్టర్ మేకల బక్కయ్య(59) శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం అతడి మృతదేహాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సీఈఓ ఆలకుంట్ల సైదులు, వివిధ పార్టీల నాయకులు బాదె ధర్మయ్య, కొండా జానకిరాములు, శ్రవణ్, సత్యనారాయణ, శ్రీనివాస్, రామినేని పుష్పావతి, లక్ష్మారెడ్డి, ఆనంద్, సైదమ్మ, నాగయ్య, రామనర్సయ్య పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై వినూత్న ప్రచారం



మిర్యాలలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పిస్తున్న రాచకొండ ప్రభాకర్

నూతనకల్: మాదకద్రవ్యాల నివారణపై ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ వినూత్న ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం మిర్యాల గ్రామంలో నో డ్రగ్స్ – సేవ్ లైఫ్ అనే అంశంపై కరపత్రాలను విడుదల చేశారు. ప్రత్యేక వేషధారణలో యువతకు అవగాహన కల్పించారు.

జగదీష్‌రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం



మాట్లాడుతున్న మిర్యాల వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్ : రైతుల పక్షాన అసెంబ్లీలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మిర్యాల వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. ఆదివారం చెట్లముకుందాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్పష్టమైన కారణం లేకుండా జగదీష్‌రెడ్డిపై వేటు వేయడం హేయమైన చర్య అని తెలిపారు. జగదీష్‌రెడ్డి గొంతు నొక్కి ఏదో సాధిస్తామంటే అది ప్రభుత్వ పిచ్చి ఆలోచన మాత్రమే అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదేవర వెంకన్న, బెల్లంకొండ వెంకన్న, సతీష్, కృష్ణ, గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ మృతి



శ్రీనివాస్(ఫైల్)

నాగారం : మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మత్రిపల్లి శ్రీనివాస్ (35) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన గత కొంత కాలంగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఆయన మృతిపట్ల మండల ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్తులు సంపెట కాశయ్య, యారాల నర్సింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని కొమరబండ ఎస్సీకాలనీలో మాదిగల కులదైవమైన బంగారు మైసమ్మ ఆలయ నిర్మాణానికి పెద్ద మాదిగ దేవపంగు ధనమూర్తి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ ప్రజల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నెమ్మాది బాబు, మత్స్య సహకార సంఘ చైర్మన్ దేవపంగు వెంకటి, మాజీ చైర్మన్ చిన్న శంభయ్య, నెమ్మాది శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో సమస్యలు తీర్చరూ..

- అసంపూర్తిగా పనులు
- ఫర్నిచర్‌లేక పాఠకుల పాట్లు
- కొరవడిన కనీస వసతులు



జాజిరెడ్డిగూడెం గ్రంథాలయ భవనం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయానికి రోజురోజుకూ పాఠకుల సంఖ్య పెరుగుతోంది. మండలంతోపాటు సమీప మండలాలైన శాలిగౌరారం, నాగారం, తుంగతుర్తి ప్రాంతాల నుంచి కూడా పాఠకులు ఇక్కడికి వచ్చి చదువుకొని వెళ్తుంటారు. అనేకమంది ఉద్యోగార్థులు ఇక్కడికి వచ్చి ప్రిపేర్ అవుతుంటారు. కానీ ఇక్కడి గ్రంథాలయంలో ఎలాంటి వసతులు లేకపోవడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారు. గ్రంథాలయానికి సుమారు 11లక్షలతో భవనం నిర్మించారే తప్ప ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదు. అలాగే కొన్ని పనులు కూడా అసంపూర్తిగా నిలిచిపోయాయి.

కొరవడిన కనీస వసతులు..

గ్రంథాలయంలో కనీస వసతులు కొరవడ్డాయి. ఇంతవరకు సరైన ఫర్నిచర్ లేదు. ఏదో దాతలు ఇచ్చిన కొద్దిపాటి ఫర్నిచర్‌తో వెళ్లదీస్తున్నారు. బల్లాలు, కుర్చీలు సరిపోను లేక పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. నిధుల లేమితో మరుగుదొడ్ల నిర్మాణం కొన్నేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయింది. నీటి వసతికూడా లేదు. బోరు వేసి ట్యాంక్ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. భవనం పైభాగంలో కంటిగోడ నిర్మాణం చేపట్టకపోవడంతో వర్షపు నీళ్లు కిటికీల లోంచి భవనంలోకి చేరుతున్నాయి. దీంతో పుస్తకాలు, పత్రికలు తడిచిపోతున్నాయి. వర్షాకాలమైతే పాఠకులు లోపలకూర్చొని చదువుకోలేని పరిస్థితి ఏర్పడుతోంది. గ్రంథాలయం ముందు భాగంలో సీసీ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఇప్పటికైనా గ్రంథాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను పూర్తి చేయించాలని పాఠకులు కోరుతున్నారు.

కనీస వసతులు కల్పించాలి



“ మా జాజిరెడ్డిగూడెం గ్రంథాలయంలో కనీస వసతులు కల్పించాలి. ఈ గ్రంథాలయానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అనేక మంది వచ్చి చదువుకొని వెళ్తున్నారు. రోజు రోజుకూ పాఠకుల సంఖ్య పెరుగుతూనే ఉంది. కానీ సౌకర్యాలు లేక వారంతా ఇబ్బందులు పడుతున్నారు.

– కొర్రపిడత నరేష్, పాఠకుడు

పనులను పూర్తి చేయించాలి



“ గ్రంథాలయంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేయించాలి. మరుగుదొడ్ల నిర్మాణం కొన్నేళ్లుగా మధ్యలోనే ఆగిపోయింది. అలాగే ఫర్నిచర్‌ను కూడా ఏర్పాటు చేయాలి. పాఠకులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి.

– బందారి నవీన్, పాఠకుడు

పనిచేసే వారిని గుర్తించాలని వినతి



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న యోగానందచారి, నాయకులు



మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

అర్వపల్లి : కాంగ్రెస్ పార్టీలో పనిచేసే వారిని గుర్తించాలని కోరుతూ అర్వపల్లిలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానందచార్యులు ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆదివారం వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికే ప్రాధాన్యం కల్పిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, సతీష్‌రెడ్డి, బొరోజు ఉపేందర్, వేముల భిక్షం, వల్లాల ఖాజ, రమావత్ లాలు, శ్రీను పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



ప్రమాణ స్వీకారం చేస్తున్న అసోసియేషన్ సభ్యులు

సూర్యాపేట : పట్టణంలోని క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు ఐకమత్యంతో పనిచేసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ది సూర్యాపేట క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట క్లాత్ మర్చంట్ అసోసియేషన్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్, సాగిరాజు మధుసూదన్, సయ్యద్ షఫి, ప్రధాన కార్యదర్శి శింగిరికొండ ప్రదీప్‌కుమార్, ప్రధాన సలహాదారులు గండూరి శంకర్, శింగిరికొండ రవీందర్, మొరిశెట్టి కోటేశ్వరరావు, ఈగ వెంకటేశ్వర్లు, కర్నాటి సురేందర్, కోశాధికారి అనంతుల రాజేశ్వర్, సహాయ కార్యదర్శి బొమ్మగాని సైదులు, సంయుక్త కార్యదర్శి తేలుకుంట్ల చంద్రశేఖర్, దాసరి రమేష్, పీఆర్‌ఓ పానవి యాదగిరి, కార్యవర్గ సభ్యులు మొరిశెట్టి సత్యనారాయణ, కందిబండ శ్రీను, శ్రీరంగం శ్రీనివాసు, మహేందర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



ఆత్మకూర్(ఎస్) : జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూర్(ఎస్) : తెలంగాణ అసెంబ్లీలో దళిత స్పీకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం రామన్నగూడెం స్టేజీ వద్ద ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలకల గోపాల్ రెడ్డి మాట్లాడారు. జగదీష్‌రెడ్డి తక్షణమే స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అసెంబ్లీ సంప్రదాయాలను కాలరాస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురుగు మల్లేష్ గౌడ్, నల్లెడ మాధవరెడ్డి, పాల్వాయి వెంకటేష్, బొక్క గంగారెడ్డి, సురుకంటి నాగిరెడ్డి, ఆరుట్ల సంజీవరెడ్డి, మెట్టు జనార్దన్ రెడ్డి, కన్నోజు వెంకటేశ్వర్లు, శంబారెడ్డి, ఉపేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీను, పెద్దింటి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : అసెంబ్లీలో స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నాయకులు ఆదివారం సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పచ్చిపాల సుమతివెంకన్న, జిల్లా నాయకులు బొబ్బిలి వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి, తాళ్లపెల్లి సురేష్, పాక అమృతమల్లు, విద్యాసాగర్, నలమాస ఉపేందర్, అశోక్‌రెడ్డి, రమేష్, శ్రీనివాస్, యల్లేష్, కంట్లం, వెంకటేశ్వర్లు, కాటయ్య, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



మద్దిరాల : కేటీఆర్, జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నేడు కంటి వైద్యశిబిరం

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్సీ విజన్ లేజర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి, సుదగాని నాగేశ్వరరావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంటల వరకు జరిగే వైద్యశిబిరానికి పెన్షనర్లు తమ హెల్త్ కార్డులు వెంట తెచ్చుకోవాలని సూచించారు.

ఎమ్మెల్సీని కలిసిన పీఎంటీఏ టీఎస్ ఉపాధ్యాయులు



శ్రీపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : ఎమ్మెల్సీగా ఘన విజయం సాధించిన పింగిలి శ్రీపాల్‌రెడ్డి, పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గండు లక్ష్మణ్, పీఎంటీఏ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తరాల జగదీష్‌లను ప్రోగ్రెసివ్ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుండగాని రాజయ్య మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ జిలాని, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర నాయకులు కాసా నాగేశ్వరరావు, గుర్రాల సోమయ్యగౌడ్, సింగం వెంకన్న, శ్రీకాంత్, నవీన్, యడ్ల మల్లికార్జునరెడ్డి, కృష్ణ, తిరుమలేష్ పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి



బ్యాంకు శాఖను ప్రారంభిస్తున్న డాక్టర్ సుబ్బారావు తదితరులు

కోదాడరూరల్ : నూతనంగా ఏర్పాటు చేస్తున్న సహకార సంఘం బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలందించాలని పట్టణ ప్రముఖ వైద్యుడు జాస్తి సుబ్బారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన గాయత్రి సహకార బ్యాంకు 61శాఖను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా ప్రజలకు రుణాలు అందజేస్తూ వారి వ్యాపారాలకు, రైతులకు తోడ్పాటు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు టి.వెంకటేశ్వరరావు, వర్తక సంఘం అధ్యక్షుడు మేళ్లచెరువు కిషోర్, మందాడి పాపిరెడ్డి, బ్యాంకు విజయవాడ రీజినల్ హెడ్ కోట శ్రీనివాసులు, బ్రాంచ్ హెడ్ బండారు రఘుపవన్, ముత్యాల లక్ష్మణ్‌రెడ్డి, ఎం.సౌజన్య, రాజిరెడ్డి, సత్యం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తాం



కంబాల శ్రీనివాస్

హుజూర్‌నగర్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకునేంతవరకు రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాల్గవ సారి ఎన్నికైన శ్రీనివాస్‌ను ఆదివారం పట్టణంలో సీపీఐ నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతు సమస్యలపై పోరాటంలో రైతు సంఘానిది క్రియాశీలక పాత్ర అని అన్నారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘ రాష్ట్ర నాయకుడు కొప్పోజు సూర్యనారాయణ, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, యల్లావుల ఉమ, జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐదవ రోజుకు చేరిన నిరసన దీక్షలు



తిరుమలగిరిలో దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తిరుమలగిరి : ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను అన్నారు. తిరుమలగిరిలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న నిరసన దీక్షలు ఆదివారం ఐదవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్గీకరణ పూర్తయ్యాకే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అన్నారు. ఈ దీక్షలో బోడ సాయి, కందుకూరి రాజేష్, శ్రీను, సిద్ధార్థ, సన్ని, ఉపేందర్, ఛత్రపతి, తదితరులు పాల్గొన్నారు.

కృతజ్ఞత సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



అర్వపల్లి : తిమ్మాపురం నుంచి తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

అర్వపల్లి : తుంగతుర్తిలో ఆదివారం రాత్రి జరిగిన కృతజ్ఞత సభకు జాజిరెడ్డిగూడెం మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. వెళ్లిన వారిలో సామ అభిషేక్‌రెడ్డి, గుడిపల్లి మధుకర్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, ఇందుర్తి వెంకట్‌రెడ్డి, దాసరి సోమయ్య, బైరబోయిన సైదులు, జలేంధర్, మహరాజు, మాదగాని విక్రం, జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, జాల నర్సయ్య ఉన్నారు.

నూతనకల్ : తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్న కృతజ్ఞత సభకు మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి ఆదివారం భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పసుల అశోక్ యాదవ్, చిప్పలపెల్లి యాదగిరి, చురుకంటి చంద్రారెడ్డి, పగిళ్ల అశోక్, బద్దం వెంకట్ రెడ్డి, మూడ్ మోహన్‌నాయక్, నవిలె ఉపేందర్, మధుసూదన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్ నుంచి సభకు తరలివెళ్తున్న నాయకులు

పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజలకు చిరస్మరణీయుడు

మునగాల : భాషాప్రయుక్త రాష్ట్రాల పితామహుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజలకు చిరస్మరణీయుడని అంతర్జాతీయ వాసవీక్లబ్ వైస్‌ప్రెసిడెంట్ వంగవేటి వెంకటగురుమూర్తి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కూడలిలో, ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో గల ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అమరణ నిరాహార దీక్ష చేసిన గొప్ప త్యాగశీలి అని కొనియాడారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షుడు అర్వపల్లి ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బ్రహ్మదేవర అఖిల్, వాసవీ క్లబ్ ట్రెజరర్ కందిబండ సతీష్, జోనల్ చైర్మన్ కాపర్తి మణికంఠకుమార్, ఆర్యవైశ్య పెద్దలు పీవీడీ.ప్రసాద్, గన్నవరపు వెంకన్న, పలువురు గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



సమావేశంలో పాల్గొన్న దాతలు, తదితరులు

సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికలు, బాలుర హాస్టళ్లలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు, ఆత్మకూర్(ఎస్) మండల విద్యాధికారి పాతులోతు ధారాసింగ్ రాథోడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విశ్వభారతి పాఠశాలలో దాత బి.శివనాగులు నాయక్ రూ.35వేలతో 500మంది గిరిజన విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీటీడబ్ల్యూ శంకర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. గిరిజన విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి గుగులోతు హుస్సేన్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు తావుర్యా నాయక్, సూర్యాపేట డివిజన్ అధ్యక్షుడు వాంకుడోతు వెంకన్న, ధరావత్ రవీందర్, లావుడ్యా చందులాల్, రవి, రాజు, దీప్‌సింగ్, హాస్టల్ వార్డెన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

అర్వపల్లి : అర్వపల్లిలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయానికి చెందిన 200మంది 10వ తరగతి విద్యార్థినులకు ఆదివారం మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ వ్యవస్థాపకుడు గంట రవీందర్, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రవి, హైదరాబాద్ ట్రాఫిక్ సీఐ అంజపల్లి నాగమల్లు ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కేజీబీవీలలో వివిధ రకాలుగా సాయం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోమటి సోమయ్య, సీఆర్‌టీలు విజయశ్రీ, భవాని, సామాజిక కార్యకర్త రెంటాల కరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలోని కేజీబీవీలో పరీక్ష ప్యాడ్‌లతో విద్యార్థులు

లెక్చరర్‌కు సన్మానం

అర్వపల్లి : మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన పొట్టెపాక లింగయ్య కుమార్తె శ్రావణి ఇటీవల జూనియర్ లెక్చరర్‌గా ఎంపికై సీఎం రేవంత్‌రెడ్డి నుంచి ఉద్యోగ నియామకపత్రాన్ని అందుకుంది. నెమ్మికల్ కళాశాలలో విధుల్లో చేరిన సందర్భంగా ఆదివారం గ్రామంలో ఆమెను గ్రామస్తులు, బంధువులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొట్టెపాక సైదులు, శైలజ పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



బోరింగ్‌ను ప్రారంభిస్తున్న ఫాదర్ అలెగ్జాండర్

ఆత్మకూర్(ఎస్) : దాతల సహకారం అభినందనీయమని ఫాదర్ అలెగ్జాండర్ అన్నారు. మండల పరిధిలోని నెమ్మికల్ సవిత నగర్ కాలనీలో మాలల స్మశాన వాటిక వద్ద గ్రామానికి చెందిన గరిగంటి కాంతయ్య నిర్మల దంపతులు సొంత డబ్బులతో బాత్రూం, చేతి పంపు, ఒక గదిని నిర్మించగా.. ఆదివారం ఫాదర్ అలెగ్జాండర్ వాటిని ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్తులు గరిగంటి ప్రకాష్, గంపల నారాయణ, పురం జాన్, మాజీ సర్పంచ్ గంపల సతీష్, గాదరి ముత్తయ్య, పురం సైదులు, గరిగంటి రజిత, మద్దూరి కనకయ్య, దావీదు, గరిగంట శ్రీను, గంపల వెంకన్న పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

తుంగతుర్తి : గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు అన్నారు. ఆదివారం కొత్తగూడెంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.15లక్షలతో సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొనకొండ సంధ్యరమేష్, పాండవుల పద్మ, కొమిరెల్లి, సుదర్శన్, వీరయ్య, నాగరాజు రాములు, సతీష్, లింగమూర్తి, కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న అనురాధ

వర్ధంతి సభలను జయప్రదం చేయాలి



భానుపురి: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

భానుపురి : 18వ తేదీ నుంచి 23వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి సభలను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 23వ తేదీన నేరేడుచర్ల పట్టణంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా నాయకుడు కట్ట రమేష్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు సూరం విజయ్, వంటికొమ్ము నగేష్, ఐతరాజు నవీన్, ఉత్తరాది పవన్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ ముష్కరుల దౌర్జన్యాలకు, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సభలను గ్రామ గ్రామాన నిర్వహించాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఏపూరులో నిర్వహించిన మండల స్థాయి పీవైఎల్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత భగత్‌సింగ్, రాజ్‌గురు, సుక్‌దేవ్‌లను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర నాయకులు బండి రవి, జిలేరు, బత్తిని ఎల్లయ్య, సుదగాని వెంకన్న, ఉదయ్, కుంట రవి, కొరివి ప్రవీణ్, వరుణ్, సందేశ్, మధు, గోపాల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.